## రియల్ దందా.. జిందాబాద్!



- తెలంగాణ రాజధానిలో తగ్గని రియల్ బూమ్
- ప్రభుత్వం మారినా ధోకా లేదంటున్న నిపుణులు
- నవంబర్‌లో రిజిస్ట్రేషన్లు 25శాతం పెరుగుదల
- ప్రభుత్వ ఆదాయంలో 29శాతం వృద్ధి రేటు
- నైట్‌ఫ్రాంక్ రియల్ ఎస్టేట్ సంస్థ నివేదిక

3లో

RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శనివారం | 23 -12 - 2023 | సంపుటి: 1 | సంచిక: 218 | పేజీలు : 4 | వెల: 5/-

# నిజమా..?

- రైతుబంధు విడుదలపై సందేహాలు
- ఖాతాల్లో సరిగా పడని సర్కారీ సాయం
- రైతు భరోసా హామీపై అనుమానాలు
- కాంగ్రెస్ పాలనపై పలు చర్చలు
- సోషల్ మీడియాలో తెగ వైరల్
- ప్రభుత్వం విడుదల చేస్తే ఎక్కడంటూ ప్రశ్నలు



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

: తెలంగాణలో రైతుబంధు పథకం నిధులు సక్రమంగా రైతుల ఖాతాలో జమ కావడం లేదు. కెసిఆర్ ప్రభుత్వం ఏటా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.10 వేలు అందించిన సంగతి తెలిసిందే. రెండు విడతల్లో ఆర్థిక సాయం అందిస్తుండగా.. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రబీ సీజన్ కు సంబంధించి సాయం ఇంతవరకు అందలేదు.ఎన్నికల సమ-యంలో రైతు బంధు పథకాన్ని కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఈసీకి ఫిర్యాదు చేశారు. అటు తర్వాత బీఆర్ఎస్ ప్రత్యేక విజ్ఞప్తితో ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ ప్రభుత్వం మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకానికి మార్గదర్శకాలు రూపొందించడానికి కసరత్తు చేస్తోంది. ఇంతలో ట్రెజరీలో కెసిఆర్ సర్కార్ జమ చేసిన రూ. 7700

మిగతా 2వ పేజీలో...

# మొద్దు ఏమైంది..?

- రూ.500 సిలిండర్ హామీపై ప్రజల్లో ఆశలు
- గ్యాస్ పంపిణీ ఏజెన్సీలకు నిత్యం పరుగులు
- ఎప్పుడిస్తారోనని మహిళల ఎదురుచూపులు
- గ్యారంటీ పథకంపై ప్రభుత్వం తర్జనభర్జనలు
- నిబంధనల రూపకల్పనలో తలమునకలు



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

తెలంగాణలోరూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీపై ఎల్పీజీ డీలర్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ఆదేశాలు రాలేదని స్పష్టత ఇచ్చారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నియమ నిబంధనలు రూపొందించలేదని గ్రేటర్ హైదరాబాద్ ఎల్పీజీ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలిపారు. కేవైసీ చేసిన వినియోగదారులకే మాత్రమే రూ.500కే గ్యాస్ సిలిండర్ వస్తుందనేది అపోహ మా-త్రమేనని స్పష్టం చేశారు. కేంద్రం సూచనల మే-రకు నవంబర్ నుంచే రాష్ట్రంలో కేవైసీ పరిశీలన జరుగుతోందని, ఈ క్రమంలో రూ.500కే సిలిండర్ హామీ ఇవ్వడంతో వినియోగదారుల్లో కేవైసీపై ఆందోళన నెలకొందని చెప్పారు.గ్యాస్ సిలిండర్ ఈ కేవైసీకి సంబంధించి ఆఫీసులకు గుంపులుగా వచ్చి ఇబ్బందులు పడొద్దని రాష్ట్ర ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గతంలో ఓ ప్రకటన విడుదల చేశారు. డెలివరీ బాయ్స్ వద్దే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని స్పష్టం చేశారు. గ్యాస్ ఈ కేవైసీకి సంబంధించి కేంద్రం ఎలాంటి తుది గడువు నిర్ణయించలేదని, వీలైనంత త్వరగా వినియోగదారుల ఇంటి వద్దకే వెళ్లి కేవైసీ పూర్తి చేయాలని తమకు ఆదేశాలు అందినట్లు చెప్పా-రు. డెలివరీ బాయ్స్ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక యాప్ ద్వారా కేవైసీ ప్రక్రియ పూర్తి చెయ్యొచ్చని స్పష్టం చేశారు. ఒకవేళ బాయ్స్ వద్ద ఎవరిదైనా పూర్తి కాకపోతే, అలాంటి వారు మా-త్రమే ఏజెన్సీ ఆఫీసులకు వెళ్లాలని తెలిపారు.తెలంగాణలో మొత్తం 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా హెచ్‌పీసీఎల్ నుంచి 43.40 లక్షలు, ఐఓసీఎల్ నుంచి 47.97 లక్షలు, బీపీసీఎల్ నుంచి 29.04 లక్షల వినియోగదారులు ఉన్నారు. వీరిలో 44 శాతం మంది అంటే 52.80 లక్షల మంది ప్రతి నెలా సిలిండర్ బుక్ చేసుకుంటున్నారు. 89.99 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు ఉండగా, తొలి ప్రతిపాదన ప్రకారం వీరికి పథకాన్ని వర్తింపచెయ్యొచ్చు. అయితే, వీరిలో అనర్హులు కూడా లబ్ధి పొందే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. రెండో ప్రతిపాదన మేరకు లబ్ధి దారుల

మిగతా 2వ పేజీలో...

# ఈ సారి ఉత్తరంలోనే!

- రాహుల్ జోడోయాత్రకు ప్లాన్
- అరుణాచల్ నుంచి గుజరాత్ దాకా..
- ఇండియా గ్రూపు మీటింగ్‌లో ప్రస్తావన
- త్వరలో యాత్రపై వెలువడనున్న ప్రకటన



**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర-2 ని త్వ-రలోనే ప్రారంభించనున్నారు. జనవరి రెండో వారం నుంచి ఈ యాత్ర మొదలు కానుంది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి గుజరాత్ వరకూ ఇది కొనసాగనుంది. ఢిల్లీలో జరిగిన అచిఅ మిటింగ్‌లో భారత్ జోడో యాత్ర గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రస్తావించినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. లోకస్‌భ ఎన్నికల ముందు ఈ యాత్ర చేస్తే పార్టీ బలోపేతం అవుతుందని భావిస్తోంది హైకమాండ్. పైగా కార్యకర్తల్నీ ఎన్నికల ముందు సన్నద్ధం చేసినట్టవుతుంది. ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశీలనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి

మిగతా 2వ పేజీలో...

## ఈటల.. ఎంపీ సీటుకు సూటీ!



- మల్కాజ్‌గిరి స్థానంపై గురి
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో పార్లమెంట్‌పైకి దృష్టి
- అప్షన్లుగా జహీరాబాద్, మెదక్ లోక్‌సభ స్థానాలు
- త్వరలో అధిష్టానానికి వివరించనున్నట్లు ప్రచారం

2లో

# మహానగరంలో పెరిగిన నేరాలు

- స్థిరాస్తి కేసులు 3 శాతం.. దోపిడీలు 9 శాతం పెరిగాయి
- మహిళలపై12 శాతం పెరిగిన నేరాలు
- రేప్ కేసులు 2022లో 343 ఉంటే.. ఈ ఏడాది 403 నమోదు
- నూతన సంవత్సర వేడుకలు రాత్రి ఒంటి గంటలోపు ఆపేయాలి
- డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిపోతే రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష
- హైదరాబాద్ నగర వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సీపీ కొత్తకోట




**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు :**

నూతన సంవత్సర వేడుకలను రాత్రి ఒంటి గంటలోపు ఆపేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పబ్బులు, బార్లలో డ్రగ్స్ ఉన్నాయని తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిపోతే రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో నగర వార్షిక

మిగతా 2వ పేజీలో...

# అసలే చలికాలం.. ఆపై కరోనా

- బయటకు రావడానికి వణికిపోతున్న ప్రజానీకం
- ఎలాంటి ముప్పు ముంచుకొస్తుందోనని భయం
- హైదరాబాద్‌లో నమోదైన కేసులతో ఆందోళన
- అప్రమత్తమైన వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

తెలంగాణ సహా ఇతర ప్రాంతాల్లోనూ చలి విజృంభిస్తోంది. తూర్పు తీరం నుంచి బలమైన గాలుల కారణంగా గత 3, 4 రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. అటు, ఏపీలోనూ ఏజెన్సీ ప్రాంతాల్లో చలి పంజా విసురుతోంది. వాతావరణ మార్పులతో ఇప్పటికే చాలా మంది జలుబు, దగ్గుతో సతమతమవుతుండగా కరోనా హెచ్చరికలు ఇప్పుడూ ప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 13 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా ఆస్పత్రులు జ్వర పీడితులతో నిండిపోయాయి. చలి పంజా విసుర-ుతున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు వీలైనంత మేర సాయంత్రం, ఉదయం ఆరుబయట తిరగకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే, చాలా ప్రాంతాల్లో ప్రజలు గాలులతో కూడిన చలి కారణంగా బయటకు రావాలంటేనే జంకుతున్నారు. డిసెంబర్ మొదటి వారం నుంచి జలుబు, దగ్గు, జ్వర పీడితులు ఎక్కువయ్యారు. జాగ్రత్తలు పాటిస్తే ఏం కాదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.జ్వరం, జలుబు, గొంతు సమస్యలు పెరుగుతున్న తరుణంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడంతో ప్రజల్లోనూ తీవ్ర ఆందోళన నెలకొంది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కారణంగా కేసులు పెరుగుతున్నాయని, మాస్కులు ధరించి అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచించింది. చలి జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పదేళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్లు దాటిన వారు, గర్భిణులు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని స్పష్టం చేస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ సార్లు చేతులు కడుక్కోవాలని, తప్పనిసరైతే ప్రయాణాలు చేయాలని పేర్కొంటున్నారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శ్వా-సలో ఇబ్బందులు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. పిల్లలు, వృద్ధులు ఉన్ని దుస్తులు ధరించాలని, ఇంటి లోపల వేడిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.తెలంగాణలో దాదాపు 8 నెలల తర్వాత గత మంగళవారం రాత్రి వైద్యారోగ్య శాఖ మరోసారి కొవిడ్ బులెటిన్ విడుదల చేసింది. ఈ బులెటిన్ ప్రకారం 402 పరీక్షలు నిర్వహించగా, కొత్త కొవిడ్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకూ 14 కేసులు యాక్టివ్ గా ఉన్నట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా కేసులు నమోదు కావడంతో పలు గేటెడ్ కమ్యూనిటీల్లో మాస్కులు, శానిటైజేషన్లు మళ్లీ ప్రారంభించారు. అలాగే, పలు కార్పొరేట్ సంస్థలు సైతం తమ ఉద్యోగులను కొవిడ్ ప్రోటోకాల్ పాటించేందుకు సిద్ధంగా ఉండాల్సిందిగా అలర్ట్ చేస్తున్నాయి. అటు, నగరంలోని గాంధీ, నల్లకుంట ఫీవర్, చెస్ట్ ఆస్పత్రులతో పాటు మరో 2 ఆస్పత్రుల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైన పీపీఈ కిట్లు, డిస్పోజబుల్ బెడ్ షీట్లు, మాస్కులు, శానిటైజర్లు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.ప్రతిరోజూ భాగ్య నగరం నుంచి పలు రాష్ట్రాలకు రాకపోకలు సాగించేవారు అధిక సంఖ్యలో ఉంటారు. ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు ప్రయాణించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఏమాత్రం అనారోగ్య సూచనలున్నా ప్రయాణాలు మానుకోవాలని, వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేస్తున్నారుమరోవైపు, రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో...

# బాధతో, ఆవేదనతో నిరసన చేస్తున్నాం

- దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**

దేశంలో ప్రజాస్వామ్యం పైనా పెద్ద ఎత్తున దాడి జరుగుతుంది. బాధతో ,ఆవేదనతో నిరసన చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం నాడు ధర్నా చౌక్ లో జరిగిన అఖిలపక్ష నిరసన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని దేవాలయంగా గుర్తించె భారత పార్లమెంట్ పైనా దాడి జరిగితే ప్రధాని ,హోంమంత్రి ఒక ప్రకటన ఇవ్వాలని ఎంపీలు కోరారు. అసలు దాడే జరగనట్టు ప్రధాని వ్యవహరిస్తున్నారు. పార్లమెంట్ పైన దాడి అంటే దేశ ప్రజాస్వామ్యం పైన దాడి. దాడి పై సభలో చర్చ జరగాలి..వివరణ ఇవ్వాలని అడిగిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదని అన్నారు. దేశంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేదు.. ప్రశ్నిస్తే జైళ్లు. పొగ బాంబులు వేసిన ఆగంతకులు ఇంకా వేరే దాడి చేసి ఉంటే ప్రపంచం దేశాల ముందు

మిగతా 2వ పేజీలో...

# ఈటల.. ఎంపీ సీటుకు సూటీ!

- మల్కాజ్‌గిరి స్థానంపై గురి
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో పార్లమెంట్‌పైకి దృష్టి
- ఆప్షన్లుగా జహీరాబాద్, మెదక్ లోక్‌సభ స్థానాలు
- త్వరలో అధిష్టానానికి వివరించనున్నట్లు ప్రచారం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తన సొంత సీటు హుజూరాబాద్‌తోపాటు గజ్వేల్‌లో పోటీ చేసిన ఈటల రాజేందర్ రెండు స్థానాల్లోనూ ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన నెక్స్ట్ స్టెప్ ఏంటి? అన్న అంశం తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది. మరో మూడు నెలల్లో జరిగే ఎంపీ ఎన్నికల్లో ఈటల పోటీ చేయడం ఖాయమన్న ప్రచారం పొలిటికల్ సర్కిల్స్‌లో సాగుతోంది. దీంతో ఆయన ఎక్కడి నుంచి పోటీ చేస్తారు? అన్న అంశం చర్చనీయాంశమైంది. మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు ఈటల సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే.. అదే సీటును పార్టీ సీనియర్ నేత మురళీధర్ రావు సైతం ఆశిస్తున్నారు.దీంతో మురళీధర్ రావును మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ కు పంపి మల్కాజ్ గిరి సీటు తనకు ఇవ్వాలని హైకమాండ్‌ను కోరడానికి ఈటల సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో బీజేపీ మంచి ఓటు బ్యాంక్ సాధించింది. కార్పొరేటర్ల సంఖ్య కూడా ఈ ఎంపీ స్థానంలో బీజేపీకి ఎక్కువగానే ఉంది. దీంతో సొంత ఇమేజ్ తో పాటు పార్టీ బలం తోడు అయితే ఇక్కడ ఈజీగా గెలవచ్చు అనే అంచనాల్లో ఈటల ఉన్నారు. మల్కాజ్‌గిరి టికెట్ ఇవ్వని పక్షంలో జహీరాబాద్ లేదా మెదక్ ఎంపీ సీటు డిమాండ్ చేసే యోచనలో ఈటల ఉన్నారు. అయితే.. మెదక్ నుంచి పోటీకి సిద్ధమని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇప్పటికే ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయినా.. ఎంపీ ఎన్నికల నాటికి సత్తా చాటుతామన్న భావనలో బీజేపీ ఉంది. మోదీ ఇమేజ్ తమకు కలిసి వస్తుందని వారు లెక్కలు వేసుకుంటున్నారు.

# కొడుకుల కోసం తండ్రులు తహతహ

**నల్లగొండ, ప్రభాత సూర్యుడు :**
దీపం ఉండగానే ఇంటిని చక్క పెట్టుకోవాలనే నానుడిని నల్లగొండ జిల్లా రాజకీయ నేతలు నిజం చేస్తున్నారు. తనయులను వచ్చే ఎన్నికల్లో ఎంపీలుగా అరంగ్రేటం చేయించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధవ‌ుతున్నారు. తనయుల పొలిటికల్ ఎంట్రీకి ఆ నేతలు తంటాలు పడుతున్నారు. రాజకీయాల్లో తల పండిన ఈ నేతలు.. కొడుకులను రాజకీయ నేతలుగా తీర్చిదిద్దే పనిలోపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా ఈ పొలిటికల్ దిగ్గజాలు వ్యూహ రచన చేస్తున్నారు.రాష్ట్ర రాజకీయాల్లో దిగ్గజ నాయకుడు.. తల పండిన నేత. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలోనే అత్యధిక కాలం మంత్రిగా పని చేసిన ఘనాపాటి. ఆ నేత మరో తనయుడి పొలిటికల్ ఎంట్రీకి తహతహలాడుతున్నాడు. ఆయన ఎవరో కాదు సీఎల్పీ మాజీ నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి. వయో భారంతో పొలిటికల్ రిటైర్మెంట్ తీసుకున్న జానారెడ్డి.. తన చిన్న కొడుకు జైవీర్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జున సాగర్ నుంచి పోటీ చేయించి ఎమ్మెల్యేగా చేశాడు. మరో తనయుడు రఘువీర్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడలో పొలిటికల్ ఎంట్రీకి ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఇద్దరి కొడుకులకు టికెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం అంగీకరించలేదు. ఇపుడు రఘువీర్ రాజకీయ భవిష్యత్తు కోసం జానారెడ్డి స్కెచ్ వేస్తున్నాడు. ఇందులో భాగంగానే నల్లగొండ లోక్‌సభ స్థానంపై సీనియర్ నేత జానారెడ్డి కన్నేశాడు. అవసరమైతే తాను నల్లగొండ ఎంపీగా పోటీ చేస్తానని జానారెడ్డి ప్రకటించారు. తనయుడు రఘువీర్ రెడ్డి కోసం సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సంబంధాలతో ఎంపీ టికెట్ సాధించాలని ప్లాన్ చేస్తున్నాడు. నల్గొండ ఎంపీ సెగ్మెంట్ పరిధిలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మధ్యనే పోటీ జరిగినప్పటికీ ఎక్కువ సార్లు కాంగ్రెస్ గెలిచింది. ఈ పార్లమెంట్ సెగ్మెంట్లో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు పట్టుంది. రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నల్లగొండ పార్లమెంటు పరిధిలోని ఏడు స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక్కడి నుంచి తనయుడు రఘువీర్ రెడ్డిని బరిలోకి దించితే విజయం ఖాయమని.. రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసినట్టుగా ఉంటుందని జానారెడ్డి భావిస్తున్నారు.ఉమ్మడి



నల్లగొండ జిల్లాలో మరో సీనియర్ నేత, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే తన తాత గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నల్గొండ, మునుగోడు నియోజక వర్గాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిన్నటి శాసనసభ ఎన్నికల్లో తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నల్లగొండ, మునుగోడు నుంచి టికెట్ కోసం ప్రయత్నించినా దక్కలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా అమిత్ వ్యవహరించాడు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లోనైనా తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఇందుకోసం తనయుడు అమిత్ రెడ్డికి నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నాడు. బీఆర్ఎస్ అధినేత కూడా అమిత్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నల్లగొండ ఎంపీ స్థానం నుంచి బీఆర్ఎస్ ఖాతా తెరవలేదు. కానీ నల్లగొండ ఎంపీ స్థానం నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి గతంలో మూడుసార్లు ఎంపీగా గెలిచారు. నల్లగొండ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో గుత్తాకు అనుచర వర్గం ఉంది. నల్లగొండ పార్లమెంటు నియోజక వర్గంలో తనకు ఉన్న సత్సంబంధాలు అమిత్‌కు కలిసి వస్తాయని గుత్తా సుఖేందర్ రెడ్డి భావిస్తున్నారు.మొత్తానికి వారసుల పొలిటికల్ ఎంట్రీ కోసం తలపండిన తండ్రులు తంటాలు పడుతున్నారు. వయోభారం మీద పడుతున్న నేపథ్యంలో ఈ రాజకీయ దిగ్గజాలు కొడుకుల రాజకీయ భవితవ్యంపై బెంగ పెట్టుకున్నారు. కాలం కలిసి వచ్చి పార్లమెంటులో తనయులు అడుగు పెట్టాలన్న వీరి కోరిక నెరవేతుందో లేదో వేచి చూడాలి..!



## పాతబస్తీ హత్య కేసు ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
నాలుగు రోజుల క్రితం ఐ.ఎస్.సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న యువకుడు బాబాఖాన్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఐఎస్ సదన్ పోలీసు స్టేషన్ లో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ రోహిత్ రాజు మీడియా సమావేశంలో మర్డర్ వివరాలు వెల్లడించారు. పీడీఎస్ రైస్ అమ్ముకునే చిరు వ్యాపారులను డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న కారణంగానే ఆరుగురు కలిసి అతన్ని దారుణంగా హత్య చేసినట్లు పోలీసుల విచారణ లో తేలింది. నిందితులు చోటూ, ముబీన్, కలీం,ఫర్వాజ్, ఆమేర్, ఖలీద్ లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## మావోయిస్టుల ఐఈడిని నిర్వర్యం చేసిన పోలీసులు

**బీజాపూర్, ప్రభాతసూర్యుడు :**
ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని బీజాపూర్ జిల్లా భైరామ్గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్చార్ కాలిబాటలో మావోయిస్టులు అమర్చిన 05 కిలోల ఐఇడి ని బద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. .భద్రతా దళాలకు నష్టం కలిగించే లక్ష్యంతో ఫుట్‌పాత్‌పై కుక్కర్‌లో 5 కిలోల ఐఈడీని మావోయిస్టులు అమర్చారు. తొక్కగానే వత్తిడితో పేలే విధంగా ఐఈడిని అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టుల కుట్ర నుంచి డీఆర్జీ పార్టీ బయటపడింది. బీడీఎస్ బీజాపూర్ బృందం అక్కడికక్కడే ఐఈడీని స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేసింది.

# మొద్దు ఏమైంది..?

**మొదటిపేజీ తరువాయి..**



ఎంపికకు సమయం ఎక్కువ పడుతుంది. ఈ మేరకు నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధికారులు అందజేశారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.955 కాగా, సాధారణ కనెక్షన్లు ఒక్కో బుకింగ్ కు కేంద్రం రూ.40 రాయితీ అందిస్తోంది. ఉజ్వల్ కనెక్షన్లకు రూ.340 రాయితీ లభిస్తోంది. తెలంగాణలో మొత్తం 11.58 లక్షల ఉజ్వల్ కనెక్షన్లుండగా, కేంద్రం విజ్ఞప్తి మేరకు 'గివ్ ఇట్ అప్'లో భాగంగా రాష్ట్రంలో 4.2 లక్షల మంది రాయితీ వదులుకున్నారు. ఈ పథకం కింద ఏడాదికి ప్రతి లబ్ధిదారునికి 6 గ్యాస్ సిలిండర్లు ఇస్తే ప్రభుత్వంపై దాదాపు రూ.2,225 కోట్ల భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. అదే 12 సిలిండర్లు ఇస్తే ఆ భారం డబుల్ అవుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియాల్సి ఉంది'మహాలక్ష్మి' పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన విధి విధానాలు ఖరారు చేయాలని తాజాగా పౌర సరఫరాల శాఖకు ఆదేశాలందగా, పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం ఆ శాఖ 2 రకాల ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. రేషన్ కార్డు ఉన్న వారితో పాటు లేని వారిలోనూ లబ్ధిదారులను ఎంపిక చేయడం ఒకటి, రేషన్ కార్డులతో సంబంధం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడం ఇంకొకటిగా ప్రతిపాదించింది. మరి, దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# ఈ సారి ఉత్తరంలోనే!

**మొదటిపేజీ తరువాయి..**
జోడో యాత్ర నిర్వహించనున్నారు. గతేడాది సెప్టెంబర్ 7వ తేదీన ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి మొదలైంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్‌లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్‌లో సాగనుంది. అంటే...కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్న వివరాల ప్రకారం...ఈ యాత్ర ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్రపై ఎక్కువగా ఫోకస్ చేయనుంది. రాహుల్‌తో పాటు మరి కొందరు కీలక నేతలూ ఈ యాత్రలో పాల్గొనేలా ప్లాన్ చేసుకుంటోంది కాంగ్రెస్. ఇదే సమయంలో పలు చోట్ల బహిరంగ సభలనూ ఏర్పాటు చేయనున్నారు.

# నిజమా..?



**మొదటిపేజీ తరువాయి..**
కోట్లను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇది జరిగి రోజులు గడుస్తున్నా రైతులు ఖాతాల్లో మాత్రం ఇంతవరకు రైతుబంధు నిధులు జమ కావడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై అప్పుడే అనుమానాలు కూడా ప్రారంభమయ్యాయి. వేలకోట్ల రూపాయలు ఎటు వెళ్లిపోయాయి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి రైతుబంధు అమలు చేస్తోంది. ప్రతి ఎకరాకు రూ.5 వేల చొప్పున జమ చేస్తున్నారు. గత ఖరీఫ్ వరకు ఈ ప్రక్రియ సక్రమంగా కొనసాగింది. కానీ ఈ ఏడాది రబీకి సంబంధించి నవంబర్ 26న రైతుబంధు జమ చేయాల్సి ఉంది. కానీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. అయితే అది నిరంతర ప్రక్రియ అని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌కు విజ్ఞప్తి చేయడంతో మినహాయింపు ఇచ్చింది. అయితే నెల రోజులు గడుస్తున్నా ఎంతవరకు రైతుల ఖాతాల్లో నగదు జమ కాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రూ.7,700 కోట్లు ఎటు వెళ్లిపోయాయి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సోషల్ మీడియాలో ఇదే రచ్చ జరుగుతోంది. ఢిల్లీ టూర్లతో గడుపుతున్న రేవంత్ రెడ్డికి రైతుల ఆర్తనాదాలు వినిపించవా అన్న ప్రశ్న ఎదురవుతోంది.

# అంతర్రాష్ట్ర డ్రగ్ ముఠా గుట్టు రట్టు

**రాచకొండ, ప్రభాతసూర్యుడు :**
బెంగళూరు నుండి హైదరాబాద్ కు డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు నిందితుల్ని ఎస్ ఓ టి ఎల్ బి నగర్ పోలీసులు సహాయంతో వనస్థలిపురం పోలీసులు అరెస్ట్ చేశారు, వీరు వద్ద నుండి 30 గ్రామ్స్ ఎండిఎంయే , రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, రాజమండ్రి కి చెందిన వీరం నాగేశ్వరరావు, సూర్యాపేట కి చెందిన జితేందర్ ఇద్దరు స్నేహితులు, నాగేశ్వరరావు కుకట్పల్లిలో షేక్ సైన్స్ లైసెన్స్ లో పని చేయగా జితేందర్ తెలుగు సినిమాల్లో డబ్బింగ్ సౌండ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. బెంగళూర్ కి చెందిన నైజీరియన్ వ్యక్తి వద్ద నుంచి నాగేశ్వర్ రావ్ గ్రాము 2వేలకు కొనుగోలు చేసి హైద్రాబాద్ లో 10వేలకు విక్రయిస్తున్నారు. ఈ నెల 21వ తేదీనాడు నిందితుల ఇద్దరు బెంగళూరు వెళ్లి ఎండిఎంయే డ్రగ్స్ కొనుగోలు చేసి వస్తుండగా వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు.




# మనోరంజన్ బ్యాంక్ నోట్లతో మోసం

## ముగ్గురు నిందితులు అరెస్ట్

**మల్కాజిగిరి, ప్రభాతసూర్యుడు :**
అమాయక ప్రజలను ఎంచుకుని మనోరంజన్ బ్యాంక్ నోట్లను నకిలీ నోట్లుగా చెబుతూ మోసానికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఎల్బీనగర్ పోలీసులు సహాయంతో ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీరి వద్ద నుండి 60 లక్షలు మనోరంజన్ నోట్లు, ఒక కార్ స్వాధీనం చేసుకున్నారు.
వివరాల్లోకెళ్తే అదిలాబాద్ నివాసి మొహమ్మద్ బహుద్దీన్ గతంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ మోసాలకు పాల్పడినందుకు అతని విధుల నుంచి తొలగించారు. నిందితులు ఆండ్రిసన్ , కృష్ణ శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో టాక్సీ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. నకిలీ నోట్లు చలామణి చేస్తే మంచి కమిషన్ ఇస్తానని భాహుద్దీన్ ఆండ్రిసన్ చెప్పి అమాయక ప్రజలను గుర్తించి 1:3 రేషియో గా మనోరంజన్ నోట్లు చలామణి చేస్తుండగా ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ సి పి సుధీర్ బాబు తెలిపారు.

# అసలే చలికాలం.. ఆపై కరోనా

**మొదటిపేజీ తరువాయి..**



గత 3, 4 రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 13.90 డిగ్రీలు, ములుగు 14.40, వరంగల్ 13.50, హన్మకొండ 15, జనగామ 15.10, మహబూబాబాద్ జిల్లాలో 16.40 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణం కంటే అన్ని జిల్లాల్లోనూ సగటున ఒకట్రెండు డిగ్రీలు తక్కువగా నమోదైనట్లు చెప్పారు. సాయంత్రం నుంచి ఉదయం వరకూ చలి గాలుల కారణంగా చాలామందిలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. తేమ కారణంగా వాతావరణంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోయి చాలామందిలో శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు సంబంధిత సమస్యలు ఎక్కువయ్యాయి. అటు, పాడి పంటలకు సైతం చలి వాతావరణంతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. పాడి పశువుల్లోనూ పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు.

# మహానగరంలో పెరిగిన నేరాలు

**మొదటిపేజీ తరువాయి..**
నేర నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలనకు నార్కొటిక్ బ్యూరో తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. . సరఫరా చేసేవాళ్లు ఎక్కడ ఉన్నా వెతికిమరి పట్టికుంటామన్నారు. డ్రగ్స్ గుర్తించేందుకు స్నిఫర్ డాగ్స్‌ను వాడతామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు సహా ఈ ఏడాది అన్ని పండుగలు ర్యాలీలను ప్రశాంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కానీ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాలు 2 శాతం పెరిగాయని వెల్లడించారు. స్థిరాస్తి కేసులు 3 శాతం పెరిగాయన్నారు. దోపిడీలు 9 శాతం పెరిగాయని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో మహిళలపై కూడా నేరాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది మహిళలపై 12 శాతం నేరాలు పెరిగాయన్నారు. రేప్ కేసులు 2022లో 343 ఉంటే.. ఈ ఏడాది 403 నమోదయ్యాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే చిన్నారులపై నేరాలు 12 శాతం తగ్గాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది 63 శాతం నేరస్తులకు శిక్షలు పడ్డాయని తెలిపారు. 13 కేసుల్లో 13 మందికి జీవిత ఖైదు పడిందన్నారు. ఇక సైబర్ నేరాలు 11 శాతం పెరిగాయని తెలిపారు. సైబర్ నేరాల కారణంగా గత ఏడాది రూ.82 కోట్ల మోసాలు జరిగితే.. ఈసారి రూ.133 కోట్లను కేటుగాళ్లు కాజేశారని తెలిపారు. పోగొట్టుకున్న సొత్తులో 75 శాతం రికవరీ చేశామని చెప్పారు. వివిధ కేసుల్లో జరిగిన నష్టం విలువ రూ.38 కోట్లు ఉంటుందన్నారు. ఈ ఏడాది 79 హత్యలు, 403 రేప్ కేసులు, 242 కిడ్నాప్ కేసులు, 4909 చీటింగ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు.

# బాధతో, ఆవేదనతో నిరసన చేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి..**




భారత్ చులకనగా మారేది. పార్లమెంట్ నే రక్షించలేని భారత ప్రభుత్వం... దేశ రక్షానను పూర్తిగా గాలికి వదిలేసింది. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బోర్డర్ లో ఏదో ఒక అలజడి సృష్టిస్తారు. దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, సోనియా ,రాహుల్ గాంధీ లు ప్రజలకు బాసట గా నిలిచారని అన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# రియల్ దందా.. జిందాబాద్!

- తెలంగాణ రాజధానిలో తగ్గని రియల్ బూమ్
- ప్రభుత్వం మారినా ధోకా లేదంటున్న నిపుణులు
- నవంబర్‌లో రిజిస్ట్రేషన్లు 25శాతం పెరుగుదల
- ప్రభుత్వ ఆదాయంలో 29శాతం వృద్ధి రేటు
- నైట్‌ఫ్రాంక్ రియల్ ఎస్టేట్ సంస్థ నివేదిక



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** ప్రభుత్వాలు మారినా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌కు ధోకా లేదని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రాపర్టీ మార్కెట్లలో ఒకటిగా నిలిచింది హైదరాబాద్. ధరలు పెరుగుతున్నా ఇళ్ల కొనుగోలు కోసం ఎగబడుతున్నారు జనం. ఈ ఏడాది నవంబర్‌లో ప్రాపర్టీ స్టాంప్ డ్యూటీ రికార్డు స్థాయిలో నమోదైనట్లు నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. చాలా ఏళ్లుగా హైదరాబాద్ మహానగరంలో రియల్ భూమ్ కొనసాగుతోంది. దేశంలోని అతిపెద్ద ప్రాపర్టీ మార్కెట్లలో ఒకటిగా ఉన్న ఈ భాగ్యనగరంలో సొంత ఇల్లు, ప్రాపర్టీల కోసం జనాలు ఎగబడుతున్నారు. ధరలు పెరుగుతున్నా ఇళ్లు, ప్రాపర్టీల కొనుగోళ్లు మాత్రమం తగ్గడం లేదు. నవంబర్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు, స్టాంప్ డ్యూటీల ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నైట్ ఫ్రాంక్ నివేదిక తెలిపింది. ఈ నవంబర్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు 25 శాతం పెరిగినట్లు తెలిపింది. మొత్తం 6,268 డీల్స్ పైగా జరిగినట్లు తెలిపింది. విలువ పరంగా చూసుకుంటే గతేడాది కన్నా ఈసారి 29 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. దీని ప్రకారం అధిక ధర కలిగిన ఇళ్లకే ప్రజలు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక పాలసీ రేట్లను ఏప్రిల్ 2023 నుంచి యథాతథంగా కొనసాగించడంతో ఇళ్ల కొనుగోలుదారులకు ఊరట లభించింది. హైదరాబాద్ ప్రాపర్టీల విక్రయాల్లో స్థిరమైన వృద్ధి నమోదవుతున్నట్లు చెప్పారు. కొనుగోలుదారుల అభిరుచులకు తగినట్లుగా బిల్డర్స్ ఇళ్లను నిర్మిస్తున్నారు. పాటు లగ్జరీ ఇళ్లు కొనుగోలు చేయాలనుకునే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. జనవరి నుంచి నవంబర్ 2023 మధ్య హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ అదరగొట్టింది. జనవరి- నవంబర్ మధ్య రిజిస్ట్రేషన్ల విలువ, ప్రాపర్టీల విక్రయాలు పరంగా చూసుకుంటే ఈ కాలంలో హైదరాబాద్ లో 64,658 యూనిట్లు విక్రయమయ్యాయి. వాటి రిజిస్ట్రేషన్లు, స్టాంప్ డ్యూటీ ద్వారా మొత్తం రూ.34,205 కోట్లుగు ఆదాయం వచ్చినట్లు నివేదిక తెలిపింది. గత రెండేళ్ల కాలంలో చూసుకుంటే ఇదే అత్యధికమని పేర్కొంది. హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్లో నాలుగు జిల్లాలు హైదరాబాద్, మెడ్చెల్ మల్కాజ్గిరి, రంగారెడ్డి, సంగారెడ్డిలు ఉంటాయి. నవంబర్ 2023 నెలలో హైదరాబాద్ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లలో అత్యధికంగా రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల మధ్య ధర ఉన్న ప్రాపర్టీలు ఉన్నాయి. రూ.25- 50 లక్షల మధ్య ధర కలిగిన ఇళ్లను జనాలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అలాగే రూ.1 కోటి ఆపైన విలువ కలిగిన ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు 13 శాతంగా ఉన్నాయి. అయితే, నవంబర్ 2022 నెలతో పోలిస్తే ఇది 7 శాతం పెరుగుదల. బెడ్‌రూమ్ ఇళ్లకు డిమాండ్ క్రమేణా పడిపోతున్నది. డబుల్ బెడ్‌రూమ్‌ల కంటే హైదరాబాద్‌లో 3బీహెచ్‌కే నివాసాలకు కొనుగోలుదారుల్లో ఆదరణ పెరిగింది. 56 శాతం నుంచి 58 శాతానికి చేరింది. నాలుగు బెడ్‌రూంలు ఉండే 4బీహెచ్‌కే నివాసాల కొనుగోళ్లు 5 శాతం నుంచి 7 శాతానికి పెరగింది. ఫార్మాసిటీలో స్థానంలో రెసిడెన్షియల్ సిటీని నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.



# పెండింగ్ చలాన్లపై మరోసారి భారీ డిస్కౌంట్

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పోలీసుశాఖ**


**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ ప్రకటించింది. పెండింగ్ చలాన్ల పై మరోసారి భారీ డిస్కౌంట్ ఇచ్చేందుకు తెలంగాణ పోలీసుశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్ చలాన్లను త్వరగా చెల్లించేందుకు వాహనదారులకు రాష్ట్ర పోలీసులు బారీ రాయితీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. గతంలో ఇచ్చిన దానికన్నా ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చేందుకు పోలీసులు ముందుకు వచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లు డిస్కౌంట్‌తో కట్టవచ్చని తెలిపింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం డిస్కౌంట్, టూవీలర్ చలాన్లకు 80 శాతం డిస్కౌంట్, ఫోర్ వీలర్స్, ఆటోలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించారు. లారీలతో పాటు ఇతర హెవీ వెహికిల్స్‌కి 50 శాతం డిస్కౌంట్ ఇచ్చారు. ఆన్‌లైన్‌తో పాటు మీసేవ సెంటర్స్‌లో డిస్కౌంట్‌లో చలాన్స్ పేమెంట్ చేసే అవకాశాన్ని పోలీస్ శాఖ కల్పించింది. 2022లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు తెలంగాణ వ్యాప్తంగా 300 కోట్ల చలాన్స్ వసూలు అయ్యాయి. ఆ తర్వాత జనరేట్ అయిన చలాన్లకు డబ్బులు సరిగా వసూలు కాలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. చలాన్లు భారీగా పెరిగిపోతుండడంతో పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ముక్కోటికి ధర్మపురి ముస్తాబు




**జగిత్యాల, ప్రభాతసూర్యుడు :** దక్షిణ కాశిగా పేరు ప్రఖ్యాతి గాంచిన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరగనున్నాయి... సంవత్సరంలో కేవలం ముక్కోటి ఏకాదశి రోజు తెరుచుకోనున్న వైకుంఠ ద్వార తలుపులను రేపు ఉదయం ప్రాత:కాలమున 5 గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైకుంఠ ద్వారం తెరుచుకోనుంది, వైకుంఠ ద్వారం ద్వార లక్ష్మి నరసింహస్వామి వార్లు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపలంకరణతో శ్రీ ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం మిరుమిట్లు గొలుపుతు కొత్త శోభను సంతరించుకుంది. ఇప్పటికే ధర్మపురిలో ఓ పండుగ వాతావరం నెలకొంది. వైకుంఠద్వారం ద్వార స్వామి వారిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. రేపు సుమారుగా 60 వేలకు పైగా మంది భక్తులు వైకుంఠ ద్వారం స్వామి వారిని దర్శించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ముక్కోటికి యాదాద్రిలో ప్రత్యేక ఏర్పాట్లు



**యాదాద్రి, ప్రభాతసూర్యుడు :** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఉత్తర ద్వార దర్శనం ద్వారా లక్ష్మి నరసింహ స్వామి వారి భక్తులకు దర్శనమివ్వరున్నారు. శనివారం ఉదయం 6:15 నిమిషములకు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని ఆలయ ఈవో రామకృష్ణారావు తెలిపారు. వేలాదిగా భక్తులు తరలివస్తారని అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు ఉత్తర ద్వార దర్శనం ద్వారా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకునేందుకు రాష్ట్రంలోని ముగ్గురు మంత్రాలతో పాటు ఉన్నతాధికారులు కూడా రానున్నట్లు తెలిపారు ఉదయం నుండిసాయంకాలం నాలుగు గంటల వరకు భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శనాన్ని అనుమతించడం జరుగుతుందని భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేందుకు ఏర్పాటు చేస్తున్నామనిరామకృష్ణారావు తెలిపారు.



# విద్యాలయాలకు పూర్వ విద్యార్థులు చేయూతనివ్వాలి

**గవర్నర్ తమిళిసై**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** కళాశాలల్లో విద్య పూర్తి చేసి వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదివిన కళాశాలకు వీలైనంత సహకారం అందించేందుకు ముందుకు రావాలని గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ అన్నారు. ఈ రోజు కూకట్పల్లి జె.ఎన్.టి.యు.హెచ్.లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీలో పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జె.ఎన్.టి.యు.హెచ్ హైదరాబాద్ పూర్వ విద్యార్థులంతా కలిసి యూనివర్సిటీలో అభివృద్ధి పనులకు తోడ్పాటు అందించటం, ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని అన్నారు. పూర్వ విద్యార్థుల కలయిక తమ ఆనందం కోసమే కాకుండా తాము విద్యనభ్యసించిన విద్యా సంస్థకు వీలైనంత చేయూత అందించే విధంగా ఉండాలని కోరారు. అంతకు ముందు మెకానికల్ ఇంజనీరింగ్ సెమినార్ హాల్ ప్రారంభం అనంతరం స్టేజీ పైకి వెలుతుండగా ప్రమాదవశాత్తు గవర్నర్ తూలిపడబోయారు. అమె వెంట వున్న బధ్రతా సిబ్బంది పట్టుకున్నారు.

# ఎల్కతుర్తిలో ఘోర ప్రమాదం

**నలుగురు దుర్మరణం**



**హన్మకొండ, ప్రభాతసూర్యుడు :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట శివారులో శుక్రవారం తెల్లవారుజామున లారీ కారును ఢీకొన్న ప్రమాదం లో కారులోని నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఏటూరునాగారంకు చెందిన వారిగా గుర్తించారు. మంతెన కాంతయ్య (72), మంతెన శంకర్ (60), మంతెన భరత్ (29)మంతెన చందన ( 16) అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను ఎంజిఎం మార్చురీకి తరలించారు. మంతెన రేణుక (60), మంతెన భార్గవ్ (30), మంతెన శ్రీదేవి (50) లకు గాయాలయ్యాయి. వారికి ఎంజిఎం లో చికిత్స అందిస్తున్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరంతా వేములవాడ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

# ఎర్రమంజిల్ ఏరియాలో అగ్ని ప్రమాదం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** పంజాగుట్ట ఎర్రమంజిల్ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఓ భవనంలోని 4వ అంతస్తులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదం నుంచి బయటపడిన కొందరు వ్యక్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసారు. ఆరవఅంతస్థులో చిక్కుకున్న కుటుంబాన్ని స్థానికులు, పోలీసులు రక్షించారు. కాగా, ప్రమాదానికి షాక్ సర్క్యూట్ కారణమా లేదా గ్యాస్ సిలిండర్ లీక్ అవడం అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం మంటలను అదుపులోకి వచ్చాయని, తదుపరి విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు.

# హెూటళ్ల గ్యాస్ ధర తగ్గింపు

**కమర్షియల్ సిలిండర్‌పై రూ.39.50 కుదింపు**



**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :** సవరించిన గ్యాస్ సిలిండర్ ధరలను గ్యాస్ ఏజెన్సీలు శుక్రవారం ప్రకటించాయి. కమర్షియల్ వంట గ్యాస్ (ఒఖఉ) ధరలను రూ.39.50 మేర తగ్గించినట్టు వెల్లడించాయి. అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో ధరలకు అనుగుణంగా సవరించినట్టు తెలిపాయి. అయితే గృహ వినియోగ వంటగ్యాస్ ధరల్లో ఎలాంటి మార్పులేదని గ్యాస్ ఏజెన్సీలు వెల్లడించాయి. కాగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరల తగ్గుదలతో హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులు స్వల్ప ఉపశమనాన్ని పొందనున్నారు. తాజా తగ్గింపుతో దేశరాజధాని న్యూఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ ధర రూ.1796.50 నుంచి రూ.1757లకు తగ్గింది. ముంబైలో రూ.1,710, కోల్‌కతాలో రూ.1868, చెన్నైలో రూ.1929కి స్వల్పంగా తగ్గాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి.

# పేపర్ ప్లేట్ తయారీ కంపెనీలో అగ్ని ప్రమాదం

**కుత్బుల్లాపూర్, ప్రభాతసూర్యుడు :** షార్ట్ సర్క్యూట్ తో పేపర్ ప్లేట్స్ తయారు చేసే కంపెనీలో అగ్నిప్రమాదం జరిగింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి రామ్ రెడ్డి నగర్ లోని బాలాజీ పేపర్ ప్లేట్స్(ఇస్తరాకుల)లు తయారు చేసే కంపెనీలో స్వల్పఅగ్ని ప్రమాదం సంభవించింది. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది. షాక్ సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించాయనిపోలీసులు భావిస్తున్నారు. సుమారు 5లక్షల మేర ఆస్థి నష్టం వాటిల్లిందని యజమాని అశోక్ తెలిపాడు.

# ఇథనాల్ పరిశ్రమ మాకొద్దు

**నిర్మల్, ప్రభాత సూర్యుడు :** కొత్తగా ఏర్పాటు చేసే ఇథనాల్ పరిశ్రమ వల్ల పచ్చని తమ పంట పొలాలు నాశనమై తమ బతుకులు రోడ్డున పడతాయని నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల రైతు ఆందోళన చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును ఆపి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం దిలావర్పూర్ గుండంపల్లి గ్రామాల మధ్య నూతనంగా ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో కొందరు ప్రైవేటు వ్యక్తులు పరిశ్రమ నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే ఈ పరిశ్రమ ఏర్పాటుతో పరిశ్రమ ద్వారా వచ్చే వ్యర్థాలతో, మూడు పంటలు పండించే తమ పచ్చని పంట పొలాలు నాశనం అవుతాయని గత కొంతకాలంగా ఈ ప్రాంత రైతులు ఆందోళనలు చేపట్టారు. తాజాగా బుధవారం స్వచ్ఛందంగా బంద్ ను పాటించి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. మూడు గ్రామాల నుండి సుమారు 3000 మంది రైతులు ఈ నిరసనలు పాల్గొని మండలంలో బంద్ ను పాటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సదరు పరిశ్రమ ఏర్పాటును నిలిపి తమ పంట పొలాలను మరియు పర్యావరణాన్ని కాపాడాలని మండలంలోని రైతులు కోరుతున్నారు

ప్రభాత సూర్యుడు

శనివారం,
23 డిసెంబర్ 2023

# డబ్బులుంటేనే రాజకీయాలు అనే ఆలోచన పక్కన పెట్టాలి..

- ఇందిరమ్మ ఇంట్లో నివసించే సామాన్యుడూ ఎమ్మెల్యే అవ్వొచ్చు?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
డబ్బులుంటేనే రాజకీయాలు అనే ఆలోచన పక్కన పెట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇంట్లో నివసించే సామాన్యుడు కూడా ఎమ్మెల్యేగా గెలవచ్చని, అది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని చెప్పారు సీఎం. ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు సేవ చేస్తే ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని తెలిపారు. శుక్రవారం బాగ్ లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ లా కాలేజీ అలుమ్ని మీట్, గ్రాడ్యుయేషన్ డేలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం, నిరుద్యోగుల పోరాటం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కఠోర దీక్షతో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిని అయ్యానని, ఎంతో మంది పోటీలో ఉన్నా కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తనకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. వివేక్, వినోద్ రామాయణంలో లవకుశుల



లాంటివారని కొనియాడారు. ఎంత సంపాదించామనేది కాదు.. సమాజానికి ఎంత పంచామనేది సామాజిక బాధ్యత అనేది కాకా విధానమన్నారు. అటువంటి కాకా వెంకటస్వామి వర్ధంతి రోజు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం గొప్ప కార్యక్రమమని అన్నారు. గత 50 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత కాకా సొంతమని వ్యాఖ్యానించారు. దేశ నిర్మాణంలో ఆయన వారి సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు విద్యనందిస్తున్న ఘనత కాకా కుటుంబానిదన్నారు.

తెలంగాణ ఉద్యమంలో కాకా ఫ్యామిలీ ముందుందన్న సీఎం రేవంత్ .. ఢిల్లీలోని కాంగ్రెస్ ఆఫీస్ కూడా కాకా పేరునే ఉందని తెలిపారు. దేశ నిర్మాణంలో కూడా కాకా పాత్ర ఉందన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎలానో తెలంగాణకు కాకా కుటుంబం అలా అని చెప్పుకొచ్చారు. బీఆర్ అంబేద్కర్ కాలేజీ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి చేయూతనందించేందుకు సిద్ధమని రేవంత్ హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు తాము అండగా ఉంటామన్నారు.రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధిపై కృషి చేస్తామని తెలిపారు. కళాశాల సమయంలో భవిష్యత్ కు బంగారు పునాదులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే వీలైనంత ఎంజాయ్ చేస్తూనే భవిష్యత్ వైపునకు సరైన దిశలో అడుగులు వేయాలని చెప్పారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి చెడు అలవాట్లకు బానిస కాకూడదని చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత తమ ప్రభుత్వానిది అని అందుకే విద్యార్థులంతా మంచిగా చదువుకుని సర్కార్ కొలువు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు కాలేజీలో కాకా విగ్రహాన్ని సీఎం రేవంత్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో నిరుద్యోగం గురించి మీడియా మాట్లాడదు

**మీడియా అనుసరిస్తున్న విధానాన్ని తప్పుపట్టిన రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**
దేశంలో ఉన్న నిరుద్యోగం గురించి మీడియా మాట్లాడదని, కానీ పార్లమెంట్‌లో సస్పెండ్ అయిన ఎంపీలు నిరసన చేపడుతుంటే తాను వీడియో తీస్తున్న దృశ్యం గురించి చర్చిస్తాయని రాహుల్ గాంధీమీడియాను విమర్శించారు. పార్లమెంట్ మకర ద్వారం వద్ద మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్న ఎంపీలను రాహుల్ వీడియో తీసిన విషయం తెలిసిందే. ఆ అంశంపై పలు పార్టీలు భిన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. ఇవాళ ఢిల్లీలో జరుగుతున్న ఇండియా కూటమి ధర్నా ప్రదర్శనలో రాహుల్ మాట్లాడుతూ మీడియా అనుసరిస్తున్న విధానాన్ని ప్రశ్నించారు. లోక్‌సభలో స్మోక్ అటాక్ జరిగిందని, భద్రతా వైఫల్యంఉన్నా.. దానికి కారణం ఏంటో గ్రహించాలన్నారు. నిరుద్యోగం వల్లే ఆ అటాక్ జరిగినట్లు రాహుల్ తెలిపారు.




## 22 నుంచి 26 వరకు సెలవులు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :
క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణలోని మిషనరీ స్కూళ్లకు డిసెంబర్ 22 నుంచి 26 వరకు సెలవులు ఇచ్చారు. మొత్తం 5 రోజుల పాటు సెలవులు ఉండనున్నాయి. కొన్ని పాఠశాలలకు డిసెంబర్ 25, 26 తేదీల్లో సెలవులు ఇచ్చారు. మరికొన్ని స్కూళ్లకు డిసెంబర్ 25న మాత్రమే సెలవు ప్రకటించారు. కాగా, డిసెంబర్ 26వ తేదీని రాష్ట్ర సర్కార్ సాధారణ సెలవుల జాబితాలో చేర్చింది. ఏపీలోని స్కూళ్లకు డిసెంబరు 25, 26 తేదీల్లో సెలవు ఉండనుంది. కొన్ని చోట్ల డిసెంబరు 23న కూడా సెలవు ప్రకటించారు.తెలంగాణలో దసరా పండగ తర్వాత ఎక్కువ రోజులు స్కూల్స్, కాలేజీలకు సెలవులు వచ్చేది సంక్రాంతి పండగకే. అలాగే ఏడాది ప్రారంభ నెల అయిన జనవరి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేవి సంక్రాంతి సెలవులే. ఈ సారి తెలంగాణలో సంక్రాంతి సెలవులు నాలుగు నుంచి ఆరు రోజులు పాటు రానున్నాయి. జనవరి 13వ తేదీన రెండో శనివారం చాలా స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అలాగే జనవరి 14వ తేదీన భోగి పండగ.. ఆదివారం వచ్చింది. జనవరి 15వ తేదీన సంక్రాంతి పండగ.. సాధారణంగా సెలవులు ఉంటుంది. అలాగే జనవరి 16వ తేదీన ఆప్షనల్ హాలిడే ఇచ్చారు. దీంతో పాటు స్కూల్స్, కాలేజీలకు మరో రెండు రోజులు పాటు అదనం సెలవులు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో స్కూల్స్, కాలేజీలకు దాదాపు 6 రోజులు పాటు స్కూల్స్, కాలేజీలకు సెలవులు వచ్చే అవకాశం ఉంది.ప్రతి ఏడాది సాధారణంగా జనవరి నెలలో స్కూల్స్, కాలేజీలకు, ఆఫీస్‌లకు భారీగా సెలవులు వస్తున్న విషయం తెల్సిందే. మరికొన్ని రోజుల్లో న్యూ ఇయర్ ప్రారంభం కానుంది. 2024 న్యూ ఇయర్ సోమవారం వచ్చింది. దీంతో న్యూ ఇయర్‌కి వరుసగా రెండు రోజులు పాటు సెలవులు రానున్నాయి. ఎలా అంటే.. డిసెంబర్ 31 ఆదివారం.. జనవరి 1వ తేదీ సోమవారం.. ఈ ప్రకారంగా వరుసగా రెండు రోజులు పాటు సెలవులు రానున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం జనవరి 1వ తేదీ ఇచ్చిన సెలవును.. ఫిబ్రవరి 10వ తేదీ రెండో శనివారం పనిదినంగా ప్రకటించింది.



## ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన

**ప్రజాభవన్‌కి పెద్దఎత్తున తరలివస్తున్న ప్రజలు**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
ప్రజా సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. ప్రతి మంగళ, శుక్రవారం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు ఇప్పించాలని పెద్ద ఎత్తున వచ్చిన జనాలు తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు.హోంగార్డులకు సంబధించి 250 మంది తమ సమస్యను ప్రజా భవన్‌లో అధికారులకు విన్నవించుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ.. 250 మంది హోంగార్డులం ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు విధులు నిర్వహించిన తర్వాత.. తమకు ఆర్డర్ కాపీ లేదని 2011లో తీసేశారని, 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమకు న్యాయం చేయాలని తిరగ్గా.. తిరగ్గా 2018లో మమ్మల్ని విధుల్లోకి తీసుకుంటామని మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరినీ ఆదుకుంటామని గతంలో మాకు రేవంత్ రెడ్డి, సీతక్క, భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని.. ఇప్పుడు తమను విధుల్లోకి తీసుకుంటారనే నమ్మకంతో ప్రజా వాని కార్యక్రమానికి వచ్చామని హోంగార్డులు చెపారు.



## ఆదిలాబాద్‌ను వణికిస్తున్న చలిపులి

**అదిలాబాద్, ప్రభాతసూర్యుడు :**
ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, మంచిర్యాల అదిలాబాద్, ఆసిఫాబాద్, కొమరం భీం జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకు ఎక్కువవుతోంది. రికార్డు స్థాయిలో కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.ఈ క్రమంలో మనుషులే కాకుండా పశువులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పశువుల కోసం గోని సంచులు కుట్టించి తొడుగుతున్నారు. గత మూడు రోజులలో 12 డిగ్రీ ల నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.జిల్లాలోని సిర్పూర్ మండలంలో బుధవారం 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తెలంగాణలో నమోదైన అతి స్వల్ప ఉష్ణోగ్రతలలో అదిలాబాద్, కొమురం భీం, నిర్మల్ జిల్లాలు ఉండడం గమనారం.జిల్లాలోని గిన్నె దారిలో 8.1లీ, అదిలాబాదులో 9.4 డిగ్రీలు, కొమురం భీం జిల్లాలో 10.4లీ, నిర్మల్ జిల్లాలో 11 డిగ్రీలు, మంచిర్యాలలో 11.8 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెండు రోజులుగా చలిగాలు వీస్తుండడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే జంకుతున్నారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆరుబయటే ఎండలో పాఠాలు బోధిస్తున్నారు. అత్యల్ప ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలు కశ్మీరును తలపిస్తున్నాయి. జనాలు బయటికి వచ్చేందుకు జంకుతున్నారు, పల్లెలలో ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లడానికి రైతులు వెళ్తున్నారు. గ్రామీణ రోడ్లలో పొగమంచి ఏర్పడడంతో వాహనాలు నడపడానికి భయపడుతున్నారు

## పేద ప్రజల మనిషి కాక వెంకటస్వామి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, ప్రభాతసూర్యుడు :**
పేద ప్రజల కోసం తన జీవితాంతం పరితపించిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొనియాడారు.. శుక్రవారం మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి 9వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో వెంకటస్వామి వర్ధంతి వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఆనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి ఎదిగి పార్టీలో ఉన్నత స్థానం అయిన వర్కింగ్ కమిటీ సభ్యుని స్థాయి వరకు కేంద్ర మంత్రి పదవి వరకు వెళ్లిన నేత వెంకటస్వామి అని అన్నారు... కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వంలో ఏ పదవిలో ఉన్న పేద



ప్రజల కోసం వెంకట్ స్వామి పరితపించిన వ్యక్తి వెంకటస్వామి అని అన్నారు..తెలంగాణ ఉద్యమ తొలి దశ లోనూ, మలిదశ పోరాటంలోనూ వెంకటస్వామి పాత్ర మరువలేనిదని కృష్ణారావు అన్నారు..

# సలార్ మూవీలో విషాదం

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :
యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ లేటెస్ట్ మూవీ సలార్ విడుదల రోజే విషాదం చోటుచేసుకుంది. థియేటర్ ఎదుట ఫ్లెక్సీ కడుతూ కరెంట్ షాక్ కు గురై ప్రభాస్ అభిమాని చనిపోయాడు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఈ ఘటన జరిగింది. టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన ప్రభాస్.. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటించిన మూవీ సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ నేడు విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో పలు థియేటర్ల వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ భారీ కటౌట్స్ పెట్టారు. కొన్ని చోట్ల భారీ లైట్లతో సెటింగ్ ఏర్పాటు చేసి డ్యాన్స్ తో దుమ్మురేపారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో రంగా సినీ కాంప్లెక్స్ ఎదుట ప్రభాస్ అభిమాని బాలరాజు ఫ్లెక్సీ కట్టే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ప్రభాస్ అభిమాని బాలరాజు (27) కరెంట్ షాక్ కు గురయ్యాడు. దాంతో అక్కడికక్కడే అతడు చనిపోయాడని స్నేహితులు చెబుతున్నారు.ప్రభాస్ సలార్ మూవీ విడుదల కావడంతో అనంతపురం తపోవనానికి చెందిన బాలరాజు, అతడి ఫ్రెండ్స్ ఫ్లెక్సీ తయారు చేయించారు. సలార్ రిలీజ్ డే కావడంతో రంగా సినీ కాంప్లెక్స్ ఎదుట ఓ ఇంటిపై ప్రభాస్ ఫ్లెక్సీ కడుతుండగా ఇనుప చువ్వలు కరెంట్ తీగలకు తాకడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. మరో యువకుడు గజేంద్రకు సైతం కాలిన గాయాలయ్యాయి. బాలరాజు మరికొందరు ఫ్రెండ్స్ కొంచెం దూరంగా ఉండటంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అనంతపురానికి చెందిన బాలరాజు కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో నివాసం ఉంటున్నాడు. చిరు వ్యాపారం చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడు బాలరాజుకు భార్య శిరీష, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రభాస్ పై వీరాభిమానంతో సలార్ పార్ట్ 1 మూవీ విడుదల సందర్భంగా ధర్మవరానికి వెళ్లి థియేటర్ ఎదుట ఫ్లెక్సీ కట్టే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న ధర్మవరం వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని



పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కరెంట్ తీగలు కిందకు వేలాడటం వల్లే బాలరాజు చనిపోయాడని, అతడి బంధువులు ధర్నాకు దిగారు. బాలరాజు కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభాస్ ఫ్యాన్స్, మృతుడి బంధువులు డిమాండ్ చేశారు. పోలీసులు వారికి సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించివేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215